RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 255 శుక్రవారం, అక్టోబర్ 02, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..

34% బీసీ రిజర్వేషన్లు రద్దు!



అమరావతి, అక్టోబర్ 1:ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెర దించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శా తం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నా యని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది.అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. కోరుతూ దాఖలైనవ్యాజ్యా లను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచా యతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది.

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై

కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్:రాష్ట్రంలో నెలకొన్న ఎల్?నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. తీవ్ర వర్షాభావం వల్ల దాదాపు 235 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్?కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్?నినో పరిస్థితులు, చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సూచనలు స్వీకరించాలని నిర్ణయించారు. కరవు మండలాల ప్రకటనతో పాటు తగిన సాయం చేయాలని కేంద్రాన్ని కోరాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే దిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించాలని నిర్ణయించారు.ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశంఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. డిసెంబరులో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కుటుంబ యజమాని



మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇచ్చే పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది.పాలిటెక్నిక్?లను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జా బితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపి ణీపైనా చర్చించే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరు ద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేస్తుందని సమాచారం.

భాగ్యనగరానికి మరో బడా కంపెనీ

హైదరాబాద్:అమెరికా దిగ్గజ క్విక్ కామర్స్ సంస్థ డోర్‌డాష్ భారత్‌లో తొలి కార్యాల యాన్ని హైదరాబాద్?లో ఏర్పాటు చేసింది. తొలిదశలో 500 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుండగా, రెండేళ్లలో 3 వేల మందికి విస్తరించనున్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ లోకల్ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన 'డోర్‌డాష్' భారత్‌లో తన మొదటి కార్యా లయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ప్రస్తుతానికి ఈ సంస్థ 500 మంది ఉద్యోగు లతో కార్యకలాపాలను మొదలుపెట్టింది. రానున్న రెండేళ్లలో ఈ సంఖ్యను 3 వేలకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో భాగంగా ఈ సంస్థలో కస్ట మర్ ఎక్స్‌పీరియన్స్ అండ్ ఇంటిగ్రిటీ(సీఎక్స్ ఐ)తో పాటు జనరల్, అడ్మినిస్ట్రేషన్ విభాగా లు పని చేస్తాయి. అయితే ఈ సంస్థకు అమెరికాలోని టెంపే, మెక్సికో లోని మెక్సికో సిటీలో స్థాపించిన కేంద్రాల తర్వాత ఇప్పుడు హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సీఎక్స్ఐ సెంటర్ మూడోది కానుండటం విశేషం. 40కి పైగా దేశాల్లో కార్యకలాపాలుకస్టమర్లు, వ్యాపారులు, డెలివరీ భాగ స్వాములకు మెరుగైన సేవలను అందించడంలో చురుకుగా తోడ్పడుతూ తమ ప్రపంచవ్యాప్త కార్యకలాపాల్లో హైదరాబాద్ కేంద్రం కీలకంగా వ్యవహరించనుందని కంపెనీ ప్రకటించింది. డోర్‌డాష్‌కు ప్రపంచవ్యాప్తంగా 5.6 కోట్లకు పైగా నెలవారీ యాక్టివ్? కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ 40కి పైగా దేశాల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2025లో ఈ కంపెనీ మార్కెట్‌ప్లేస్ గ్రాస్ ఆర్డర్ విలువ 100 బిలియన్ డాలర్లకు పైగా నమోదు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్?బాబు బుధవారం హైటెక్ సిటీలో ఈ కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించారు.10 లక్షల మందికి ఉపాధిఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 2029 నాటికి జీసీసీల ద్వారా 10 లక్షల మంది ఉపాధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సుమారు 500 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయన్నారు. లక్షకు పైగా ప్రత్యక్షంగా, మూడు లక్షలకు పైగా పరోక్ష ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మరో 100 జీసీసీలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జీసీసీల్లో 5 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు.



సాయి తేజ మృతి ఘటనపై ఎన్‌హెచ్ఆర్‌సీ సీరియస్.

National Human Rights Commission

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా:

నారపల్లిలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం వి ద్యార్థి జాదవ్ సాయి తేజ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యి ంది. విద్యార్థి మృతి ఘటనపై నివేదిక పంఎ కపోవడాన్ని ప్రశ్నిస్తూ తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆమెకు నోటీసు జారీ చేసింది. అక్టోబర్ 28న ఢిల్లీలోని మానవ్ అధికార్ భవన్‌లో కమిషన్ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పిం చాలని తెలిపింది.కాగా, సాయి తేజ మృతిపై ఎన్‌హెచ్ఆర్‌సీని న్యాయశాస్త్ర విద్యార్థి సభావట్ కల్యాణ్ ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తీవ్రంగా ర్యాగింగ్ చేసి వేధింపులకు గురిచేశారని కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన సాయి తేజ సెల్ఫీ వీడియోను కూడా కమిషన్‌కు అందించినట్లు తెలుస్తోంది.

హిందూ దేవుళ్లపై మాట్లాడితే

ప్రజల మద్దతు రాదు



హైదరాబాద్, అక్టోబర్ 1:

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. దిల్లీలో కిషన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహి ంచిన సదస్సులో రేవంత్? రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతు ందిహామీల గురించి అడగితే కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారని, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మెప్పుకోసమే రేవంత్ రెడ్డి అలా మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి విమర్శిం చారు. హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు మీకు రాదని, హామీలు అమలు చేసి మంచి పాలన అందిస్తేనే ప్రజల మద్దతు కాం గ్రెస్ పార్టీకి వస్తుందని హితవు పలికారు. మ తం, కులం, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిం చడం కాంగ్రెస్‌కు అలవాటేనని, రాజకీయ అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందని దుయ్యబట్టారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇలాగే మాట్లాడి ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని గుర్తు చేశారు. "ముఖ్యమం త్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని మతాల వారు శివుడిని కొలుస్తారు. స్వాతం త్ర్యం వచ్చిన నాటి నుంచి కులాలు, మతాలు, భాష పేరుతో, ఉత్తర, దక్షిణం వేరు అంటూ కాంగ్రెస్ విభేదాలు దృష్టిస్తుంది.

ఓట్ల తొలగింపుపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు..

ఈసీకి హెచ్చరిక



హైదరాబాద్, అక్టోబర్ 1:

మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. (గురువారం) హిమాయత్ నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్స వంలో దానం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు. లేదంటే ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు.. బీజేపీతో కలిసి పని చేస్తున్నారని ఆరోపించా రు.కేవలం హిమాయత్ నగర్ డివిజన్‌లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని దానం అన్నా రు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపా డుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరు ద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని మాజీ మంత్రి దానం నాగేందర్ స్పష్టం చేశారు.

లక్షలాది యువత ఆకాంక్షలకు

ప్రతీక యూపీఎస్సీ



న్యూ ఢిల్లీ :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొని యాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండ పంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు.

'మా ఆస్తులు, మీ ఆస్తులపై

విచారణకు సిద్ధం'

హైదరాబాద్, అక్టోబర్ 1:

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పిం చారు.(గురువారం) మీడియాతో మాట్లాడు తూ.. ఎన్నో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యా ప్తంగా రైతులు బాధలో ఉన్నారని.. వారికి 6 గంటల కరెంట్ కూడా రావడం లేదని తెలిపా రు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని గుర్తుచేశారు. పాత రోజులు మళ్లీ తీసుకొస్తామని రేవంత్ చెప్పారని.. చెప్పినట్టే ఇబ్బందులు ఉన్న పాత రోజులు తెచ్చారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం, కరెంట్ కొనుగో ళ్లపై కమిషన్లు తుస్సుమన్నాయని అన్నారు. ఫార్ములా-ఈపై కేసు పెట్టారని.. ఏం తేల్చారని ప్రశ్నించారు.సీఎంకు సవాల్'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,00 0 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా



అంటూ సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. 'మిమ్మల్ని వదలం.. హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. మా తాతకు చింతమడకలో వందల ఎకరాలు ఉండేవి. ఇందుకు సంబంధించిన వివరాలు కూడా సీఎంకు పంపిస్తా' అని కేటీఆర్ పేర్కొన్నారు. రెడ్డి బాధ ఏంటో ఎవరికీ అర్థంకావడం లేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లలో 35 మంది నేత కార్మికులు చనిపోయారన్నారు.

అన్నదాతల పొట్టకొడితే మూస్తా ఊరుకోం..

● రైతుల పక్షాన ఎక్కడికైనా వెళ్తాం ..

● ఖుదావంద్‌పూర్ గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య



పరిగి, అక్టోబర్ 2 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికాసం అభివృద్ధి పేరిట రైతుల పొట్ట కొట్టడం సరైన పద్ధతి కాదని, కేవలం డబ్బులు ఇస్తే సరిపోదని, తమకు "భూమికి భూమి" ప్రత్యామ్నాయంగా కొనుగోలు చేసి ఇస్తేనే సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అంగీకరిస్తామని వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామ రైతులు తేల్చిచెప్పారు. తమ జీవనాధారమైన భూములను గుంజుకుంటే ఊరుకునేది లేదని వారు స్పష్టం చేశారు. ?గ్రామంలో 400 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని చూస్తుండగా, స్థానిక రైతుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఖుదావంద్‌పూర్ గ్రామంలో బుధవారం సర్వే నెంబర్ 98 పరిధిలోని 84.34 ఎకరాల భూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం తీవ్ర ఉద్రిక్తత మధ్య రసాభాసగా మారింది. గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, ఉప సర్పంచ్ నర్సిములు, వార్డు సభ్యులు గ్రామస్థులు, యువకులు, రైతులు ఏకమై ఈ సమావేశాన్ని పూర్తిగా అడ్డుకోవడం జరిగింది.గ్రామ ప్రజల ప్రయోజనాలను, రైతుల పొట్టకొట్టే చర్యలను తాము ఏమాత్రం సహించబో మని సర్పంచ్ స్పష్టం చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు వారి డిమాండ్లు నెరవేరే వరకు ఖుదావంద్‌పూర్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను అడ్డుకుని తీరుతామని గ్రామస్థులు అంతా కలిసి ఏకకంఠంతో తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు, మహిళలు, గ్రామ యువకులు పాల్గొని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

– ప్రజల సమస్యలను పాతరేస్తున్నారంటూ ఆగ్రహం

పరిగి మండలం ఖుదావంద్‌పూర్‌లో చోటుచేసుకున్న పరిణామాలపై గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య మండల రెవెన్యూ అధికారుల తీరుపై అత్యంత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్రామానికి సంబంధించి ఏ చిన్న సమస్యను, ప్రజా అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. ?అధికారులు పూర్తిగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. "మా గ్రామ సమస్యలపై అధికారులను కలిస్తే ఎప్పుడూ ఒకే రకమైన నిర్లక్ష్యపు ధోరణి కనిపిస్తోంది. ఎలాంటి స్పష్టత లేని, పొంతనలేని సమాధానాలు ఇస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన వారికి ఉండటం లేదు" అని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మండల రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సర్పంచ్ యాదయ్య ఆరోపించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సింది పోయి, వాటిని పాతర వేస్తూ తీవ్రమైన జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఈ నిర్లక్ష్య వైఖరి వల్లే గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

– రైతుల పక్షాన ఎక్కడికైనా వెళ్తా.. – మోడే యాదయ్య

యాదయ్య మాట్లాడుతూ.. "మా గ్రామానికి చెందిన రైతులు, వారి కుటుంబాలు దశాబ్దాలుగా నమ్ముకున్న భూములను కోల్పోతుంటే నేను చూస్తూ ఊరుకోలేను. రైతుల కన్నీటి వెనుక ఉన్న ఆవేదన నాకు తెలుసు. అన్నదాతలు రోడ్డున పడుతుంటే ప్రజాప్రతినిధిగా నా బాధ్యతను విస్మరించను. రైతుల పక్షాన ఎక్కడికైనా సరే వెళ్తాను. ప్రభుత్వ అధికారులైనా, పెద్దలైనా సరే రైతుల సమస్యను అర్థం చేసుకోవాలి" అని డిమాండ్ చేశారు. అలాగే, "మా గ్రామ రైతులకి భూములు దక్కేంత వరకు, వారికి తగిన న్యాయం జరిగే వరకు నా ప్రాణం ఉన్నంతవరకు ఈ పోరాటంలో ముందుంటాను. కేవలం అరకొర డబ్బుల పరిహారంతో రైతుల జీవితాలను నాశనం చేయాలని చూస్తే సహించేది లేదు. రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారి గొంతుకై నిలబడతాను. అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారుల వద్దకు, ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లి న్యాయం సాధిస్తాం" అని సర్పంచ్ యాదయ్య స్పష్టం చేశారు.

– తండ్రుల కాలం నాటి జీవనాధారం..

ఈ సందర్భంగా పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. తమ తండ్రుల కాలం నుంచి ప్రభుత్వం కేటాయించిన లేదా తాము కష్టపడి సాగు చేసుకుంటున్న ఈ భూములే తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారమని తెలిపారు. కేవలం విద్యుత్ సబ్‌స్టేషన్ పేరుతో ఈ భూములను ప్రభుత్వం లాక్కుంటే తమ కుటుంబాలు నూటికి నూరుపాట్లు వీధిన పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మా భూములు గుంజుకొని మీరు ఇచ్చే పరిహారం డబ్బులతో మేము ఏం చేసుకోవాలి? ఆ డబ్బులు కొద్ది రోజుల్లో అయిపోతాయి, ఆ తర్వాత మా బతుకులు రోడ్డున పడతాయి" అని రైతులు తీవ్రంగా ప్రశ్నించారు.

– డబ్బులు వద్దు.. మాకు భూములే కావాలి

ప్రభుత్వం ఇచ్చే నగదు నష్టపరిహారం తమ సమస్యకు పరిష్కారం కాదని రైతులు స్పష్టం చేశారు. తాము డబ్బుల కోసం ఎలాంటి పాట్లు పడలేదని, కుటుంబాల భవిష్యత్తు కోసం వ్యవసాయమే నమ్ముకున్నామని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వం అత్యవసరంగా ఇక్కడే సబ్‌స్టేషన్ నిర్మించాలనుకుంటే, నష్టపోతున్న రైతులందరికీ వేరే ప్రాంతంలో సమానమైన, సాగుకు యోగ్యమైన పట్టా భూములను కొనుగోలు చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 'భూమికి భూమి' ఇస్తేనే తాము భూములు అప్పగిస్తామని, లేదంటే ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు.

పోర్తెట్టి బుచ్చిరాం మృతి తీరని లోటు: ఎమ్మెల్సీ దండే విఠల్



కొమరం భీం /పెంచికల్‌పేట్, అక్టోబర్ :

మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన కమ్మర్‌గాం గ్రామానికి చెందిన సీనియర్ గిరిజన నాయకుడు పోర్తెట్టి బుచ్చిరాం మృతి గిరిజన సమాజానికి తీరని లోటని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కమ్మర్‌గాం గ్రామపంచాయతీకి సుమారు 30 ఏళ్ల పాటు సర్పంచ్‌గా సేవలందిస్తూ, గ్రామ అభివృద్ధితో పాటు గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.గిరిజనుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో, సమాజాన్ని ఐక్యంగా ముందుకు నడిపించడంలో బుచ్చిరాం కీలక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ దండే విఠల్ గారు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

- నేడు హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం

- తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహణ

- సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరు

- ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు పాల్గొనాలని పిలుపు

హన్మకొండ, అక్టోబర్ 2 : వరంగల్ మామునూరు విమానాశ్రయానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఇంట లెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో నేడు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరవుతారని ఫోరం ప్రతినిధులు తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్యకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. 1946 జూలై 4న ఆయన అమరుడయ్యారని, ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టడం సాయుధ పోరాట అమరవీరులకు ఇచ్చే గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్యతో పాటు అనేక మంది ప్రజల హక్కుల కోసం పోరాడారని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. తెలంగాణలోని ముఖ్యమైన నిర్మాణాలు, సంస్థలకు ప్రజల కోసం పోరాడిన అమరవీరుల పేర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కుల, మతాలకు అతీతంగా దొడ్డి కొమురయ్య పేరు సముచితంగా ఉంటుందని తెలిపారు.మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టే అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం పిలుపునిచ్చింది.

దోమలో బయటపడ్డ అక్రమ రిజిస్ట్రేషన్ బాగోతం..

వివాదాస్పద భూమి రిజిస్ట్రేషన్‌పై తీవ్ర ఉద్రిక్తత

తహసీల్దార్ కార్యాలయంలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం..





పరిగి, అక్టోబర్ 2 (తెలంగాణ డైలీ న్యూస్) :

డబ్బులు ఇస్తే ఏదైనా చేస్తాం అన్నట్టుంది కొంతమంది రెవెన్యూ అధికారుల తీరు.. వికారాబాద్ జిల్లాలోని కొన్ని తహసీల్దార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారుతున్నాయి. అక్రమ ముడుపులకు కక్కుర్తి పడుతున్న కొందరు అధికారులు.. వివాదాల్లో ఉన్న భూములను సైతం యథేచ్ఛగా రిజిస్ట్రేషన్ చేస్తూ పేద కుటుంబాల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఎలాంటి పంచనామా నిర్వహించకుండా, అక్రమార్కుల నుండి లక్షల్లో వసూలు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్న ఈ తంతుపై ఎన్నోసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా, జిల్లా ఉన్నతాధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. తాజాగా ఇలాంటి ఘటనే దోమ మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వెలుగులోకి వచ్చింది. ?దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన సంపల్లి లేట్, రాములు, హన్మయ్య, అన్నదమ్ముల మధ్య సర్వే నంబర్లలో 547, 548 మొత్తం 12 ఎకరాల 12 గుంటలు ఉండగా ఇద్దరు అన్నదమ్ముల పేరుపైన ఆరు ఎకరాల 6 గుంటలు, వేరువేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొని పూర్తి భూ పంపకాలు చేసుకోకుండా అంజాత మీద కాస్తులో ఉన్నారు హన్మయ్య, కు వచ్చిన వాటా 6 ఎకరాల ఆరు గుంటల భూమిలో రెండు ఎకరాల ఆరు గుంటల భూమి గతంలోనే వేరే వాళ్లకు విక్రయించడం జరిగింది. ఇప్పుడు కూడా తనకు ఉన్న 4 ఎకరాల భూమితో పాటు లేట్ రాములు భార్య పేరుపైన ఉన్న మరో 20 గుంటల భూమి సైతం వారికి తెలియకుండానే ఇది నాదే అని మొత్తం 4 ఎకరాల 20 ఇతరులకు విక్రయించడం జరిగింది. అనుమానం వచ్చిన లేటు రాములు, కుమారులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఎంత భూమి అమ్ముతున్నాడు అని అధికారులను అడగగా నాలుగు ఎకరాల 20 అని చెప్పడంతో అతని పేరు పైన 4 ఎకరాలు మాత్రమే ఉంది 20 గుంటలు మాది అని ఈ భూమి రిజిస్ట్రేషన్ చేయొద్దని అధికారులకు ఇప్పటికే అనేకసార్లు రాములు కుమారులు వినతిపత్రం సమర్పించారు అయినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించడంతో విషయం తెలుసుకున్న రాములు కుమారులు గురువారం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారుల నిర్లక్ష్యానికి వైఖరిపై పొందడానికి సమాధానంలపై విరక్తి చెందిన చందు అనే యువరైతు ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడం వికారాబాద్ జిల్లాలో కలకలం రేపింది.

– ముడుపుల మత్తులో అధికారుల అవినీతి అక్రమాలు..

రాములు కుమారులు ఎంతగా మొరపెట్టుకున్నా, దోమ మండల అధికారులు మాత్రం వారి మాటలను పెడచెవిని పెట్టారు. విక్రయదారుడు, కొనుగోలుదా రులతో కుమ్మక్కై భారీగా ముడుపులు దండుకున్న అధికారులు.. ఎలాంటి పంచనామా నిర్వహించకుండానే గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు పావులు కదిపారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు (అన్న కొడుకులు) వెంటనే తహసీల్దార్ కార్యాల యానికి పరుగులు తీశారు. రిజిస్ట్రేషన్‌ను అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, అధికారులు వారిని పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు.

ఆత్మహత్యాయత్నంతో భయానక వాతావరణం

అధికారుల ఏకపక్ష వైఖరితో మనస్తాపానికి గురైన బాధితుడు, తనకు న్యాయం జరగదనే నిరాశతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించాడు. అప్రమత్తమైన స్థానికులు వెంటనే స్పందించి అతనిని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది, ప్రాణాలు నిలిచాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న బాధితుడి కుటుంబ సభ్యులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

– ప్రశ్నార్థకంగా మారిన జిల్లా అధికారుల మౌనం

భూ వివాదాలను పరిష్కరించాల్సిన తహసీల్దార్ కార్యాలయాలే స్వయంగా వివాదాలకు ఆజ్యం పోస్తుండడం వికారాబాద్ జిల్లాలో చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి, దోమ మండలంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

ఒకే ఇంట్లో ఇద్దరు డాక్టర్లు: నిరుపేద రైతు బిడ్డల ప్రతిభను అభినందించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



ముధోల్ (నర్సాపూర్), అక్టోబర్ 01): నర్సాపూర్ మండలంలోని బూరుగుపల్లి జి తండాకు చెందిన ఓ నిరుపేద రైతు కుటుంబంలో అద్భుతం ఆవిష్కృతమైంది. కష్టాలెన్నెదురైనా వెనకడుగు వేయకుండా ఆ తండ్రి పడ్డ శ్రమకు తగ్గట్టుగానే..అతని ఇద్దరు పిల్లలు వైద్య విద్యకు ఎంపికై ఆ కుటుంబానికి తీరని కీర్తిని తెచ్చిపెట్టారు.తండాకు చెందిన జాదవ్ అనిల్ కుమార్తె జాదవ్ అనితకు తాజాగా ఎంబీబీఎస్ లో సీటులభించింది.కుటుంబానికి చెందిన అనిల్ కుమారుడు జాదవ్ యు వరాజ్ సైతం గత సంవత్సరమే ఎంబీబీఎస్ సీటు సాధించి ప్రస్తుతం వైద్య విద్యాభ్యాసం కొన సాగిస్తున్నారు.నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి,ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఓర్చి, పిల్లలను ఇంత గొప్ప స్థాయికి చేర్చడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ క్రమంలోనే ముధోల్ నియో జకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.విఠల్ రెడ్డి గారు సదరు రైతు జాదవ్ అనిల్ నివాసానికి వెళ్లి, ఆయనను ప్రత్యేకంగా కలిసి అభినందించారు.ఒకే ఇంట్లో ఇద్దరు పిల్లలు డాక్టర్ చదువులకు ఎం పికవ్వడం ఆదర్శనీయమని కొనియాడుతూ,ఆ కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగరేణి బకాయిలు వెంటనే విడుదల చేయాలి: మాజీ ఎమ్మెల్యే అమూరాజుల శ్రీదేవి



బెల్లంపల్లి , అక్టోబర్ 1 :

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సింగరేణి బకాయి బీజేపీ లడాయి" కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమూరాజుల శ్రీదేవి మాట్లాడారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి నాయకత్వంలో మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొని, సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల చెల్లింపుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సింగరేణి సంస్థకు రావాల్సిన నిధుల చెల్లింపుపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

హామీలు అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

- కాంగ్రెస్ నాయకులవన్నీ పచ్చి అబద్ధాలు.
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవకతవకలు
- ఇల్లు లేని నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు
- ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- బీఆర్ఎస్ నేత గణేష్ నాయక్ డిమాండ్



మహబూబ్ నగర్, అక్టోబర్ 2 (తెలంగాణ డైలీ న్యూస్) :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు అనేక ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి, నేడు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ?ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఆరు గ్యారెంటీలతో పాటు మొత్తం పదమూడు ప్రధాన హామీలను ప్రజల ముందు ఉంచింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల రెండు వేల ఐదు వందల రూపాయలు, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తామని చెప్పారు. రైతు భరోసా కింద రైతులకు ప్రతి ఏటా పదిహేను వేల రూపాయలు, కూలీలకు పన్నెండు వేల రూపాయలు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్నారు. అలాగే గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుండు సున్నా ఇచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జరుపుల గణేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, తెలంగాణ ఉద్యమకారులకు రెండు వందల యాభై గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. యువ వికాసం కింద విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులు మరియు ఆసరా పింఛన్ కింద నెలకు నాలుగు వేల రూపాయలు, పది లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందిస్తామని నమ్మబలికారు. ఇలాంటి ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని గణేష్ నాయక్ విమర్శించారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కనీసం అర గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. మహిళలకు ప్రతి నెల ఇవ్వాల్సిన రెండు వేల ఐదు వందల రూపాయలు ఇవ్వలేదు. అలాగే పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పి ఆ మాటే మరిచిపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజులలోనే అన్ని హామీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పారు. మరి ఆనాడు ఆర్భాటంగా అన్నా మాట ఏమైంది? ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని వెంటనే నెరవేర్చా లని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అసెంబ్లీ నివాళి



నర్సంపేట, అక్టోబరు 1:: నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి తెలంగాణ శాసనసభ సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సెప్టెంబరు 8న అసెంబ్లీలో శ్రద్ధాంజలి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించింది.తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంతకం చేసిన శ్రద్ధాంజలి తీర్మానం ఫొటోకాపీని గురువారం నల్లబెల్లి ఎంఆర్ఓ ముప్పు కృష్ణ వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డికి అందజేశారు.“వరంగల్ జిల్లాలోని నర్సంపేట శాసనసభ నియోజకవర్గ మాజీ సభ్యుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ శాసనసభ ఘనంగా నివాళులర్పించింది. ఆయన మృతి పట్ల సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకసంతప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది” అని తీర్మానంలో పేర్కొన్నారు. అనంతరం సభ కొద్దిసేపు మౌనం పాటించి దివంగత నేతకు శ్రద్ధాంజలి ఘటించింది

ఆరోగ్య కేంద్రానికి 'స్వచ్ఛ' రూపు

- ఘనంగా 'స్వచ్ఛతే మా సేవ'కార్యక్రమం
- మన్మద్ సబ్ సెంటర్ ఆవరణలో శ్రమదానం చేసిన సర్పంచ్, గ్రామస్థులు



ముధోల్ (లోకేశ్వరం), అక్టోబర్ 1: మండల పరిధిలోని మన్మద్ గ్రామంలో గల హెల్త్ సబ్ సెంటర్ (ఆరోగ్య ఉప కేంద్రం) ఆవరణలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లలిత భోజన్న ఆధ్వర్యంలో గురువారం స్థానిక మహిళలు,గ్రామస్థులు కలిసి పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు. 'స్వచ్ఛతే మా సేవ' కార్యక్రమంలో భాగంగా సబ్ సెంటర్ పరిసరాల్లో ఈ పారిశుధ్య పనులు చేపట్టారు.గత కొన్ని రోజులుగా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారాన్ని గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు, విడిసి సభ్యులు దగ్గరుండి తొలగించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత భోజన్న మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు,సబ్ సెంటర్ సిబ్బంది,స్థానిక మహిళలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్స్ నిరంతర నిఘా..

- మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి



మహబూబ్‌నగర్, 2 అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం) ద్వారా నిరంతరం నిఘా, అవగాహన కార్యక్రమాలు రక్షణ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో షీ టీమ్స్ సిబ్బంది సాధారణ దుస్తుల్లో నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు.సెప్టెంబర్ నెలలో షీ టీమ్స్‌కు అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వేధింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన చోట తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ?షీ టీమ్స్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, గురుకుల పాఠశాలల్లో ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, పోక్సో, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలు, మంచి స్పర్శ--చెడు స్పర్శ, బాల్యవి వాహాలు, ఆత్మరక్షణ, డయల్-100 తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ?మహిళలు, బాలికలు లేదా విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీ టీమ్ నంబర్ 8712659365 లేదా డయల్-100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

– అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

సెప్టెంబర్ నెలలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మరియు సురక్ష పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 11 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, మానవ అక్రమ రవాణాకు అవకాశం ఉన్న 70 హాట్‌స్పాట్ ప్రాంతాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, అక్రమ దత్తత, మహిళలు మరియు బాలికలపై నేరాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్ పిల్లలను పనుల్లో పెట్టుకోవడం, అక్రమంగా తరలించడం లేదా అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

– బాల్యవివాహాన్ని అడ్డుకున్న వైనం

జడ్చర్లకు చెందిన ఒక మైనర్ బాలికకు ఇంటి వద్ద వివాహం జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే స్పందించి బాలికను రక్షించారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి బాలికను స్టేట్ హోమ్‌కు తరలించారు. మహిళలు, బాలికలు, చిన్నారులపై నేరాలు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేదా మానవ అక్రమ రవాణాపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డయల్-112 ?షీ టీమ్: 8712659365, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం: 8712680066, చైల్డ్‌లైన్: 1098, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

బాసర బాలుడి అరుదైన ఘనత: చిన్న వయసులోనే ఋగ్వేద ఘనాంతం పూర్తి



ముధోల్ (బాసర),అక్టోబరు): నిర్మల్ జిల్లా బాసరకు చెందిన అధర్వ బాసార్కర్ అనే బాలుడు అత్యంత చిన్న వయసులోనే ఋగ్వేద ఘనాంతాన్ని పూర్తి చేసి విశేష గుర్తింపు సాధించాడు. వ్యాసపుర చరిత్రలోనే ఇంత చిన్న వయసులో ఈ ఘనత సాధించడం అత్యంత అరుదైన విషయమని శ్రీ జ్ఞానసరస్వతి ఆలయ వైదిక బృందం ప్రశంసించింది.

బాలుడి పట్టుదల, ఏకాగ్రతతో పాటు వేదవిద్యపై ఉన్న ఆసక్తి, నిరంతర సాధనే ఈ విజయానికి కారణమని పండితులు కొనియాడారు. అధర్వ సాధించిన ఈ ఘనత మన ఆధ్యాత్మిక, వేదవిద్యా సాంప్రదాయానికి మరింత వన్నె తెచ్చిందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా బాలుడిని, అతని తల్లిదండ్రులను వేద పండితులు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ప్రారంభమైన బొడ్డెమ్మ సంబరాలు

- మహాత్మా గాంధీ రోడ్డులో బొడ్డెమ్మ వేడుకలు



మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు.

నల్లబెల్లి,అక్టోబర్ 1:

మండలంలోని మహాత్మా గాంధీ రోడ్డు కాలనీలో బొడ్డెమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆడపడుచుల సంప్రదాయ పండుగల్లో ప్రత్యేక స్థానం కలిగిన బొడ్డెమ్మ వేడుకలను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా బొడ్డెమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, యువతులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళను తీసుకొచ్చారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ పండుగను మహిళలు ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. పూలతో బొడ్డెమ్మను అలంకరించి పూజలు నిర్వహించడం, అనంతరం మహిళలంతా కలిసి సంప్రదాయ పాటలు పాడుతూ సామూహికంగా వేడుకలు జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత.మహాత్మా గాంధీ రోడ్డు కాలనీలో బొడ్డెమ్మ సంబరాలు ప్రారంభం కావడంతో కాలనీలో పండుగ సందడి నెలకొంది.

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో భారీ పునర్వ్యవస్థీకరణ..

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. పోలీస్ జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పరిధులను పునర్విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పరిధుల్లో మార్పులు చేసింది. పరిపాలనా సౌలభ్యం, పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు పోలీస్‌స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు, డివిజన్లకు అధికారులు బదిలీ చేశారు. ముఖ్యంగా మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి తెచ్చారు.శంషాబాద్ డివిజన్‌లోనూ పోలీస్‌స్టేషన్ల పరిధులను అధికారులు పునర్వ్యవస్థీకరించారు. ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పేరును శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌గా మార్చడంతో పాటు మహేశ్వరం, శంషాబాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ మార్పులు చేశారు. శంషాబాద్ డివిజన్‌లోని ఆర్జీఐఏ పీఎస్, శంషాబాద్ పీఎస్‌లను పునర్వ్యవస్థీకరించారు. అలాగే రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ మార్పులు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట్ ప్రాంతాల పోలీస్ పరిధుల్లో మార్పులు జరిగాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోనూ పరిధుల పునర్విభజన జరిగింది.

మరోసారి పెరిగిన మెట్రో యాజమాన్య బదిలీ గడువు



హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్ట్ వాటా విక్రయ ప్రక్రియ డిసెంబరు 31 నాటికి పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు ఎల్ అండ్ టీ బీఎస్ఈకి సమర్పించిన నివేదికలో తెలియజేసింది. ఈ సంవత్సరం ఏప్రిల్ 29న హైదరాబాద్ మెట్రో రైలులోని తమ పూర్తి వాటాను రూ.1461.47 కోట్లకు విక్రయించేందుకు తెలంగాణ ప్రభుత్వ సంస్థ హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్?తో ఒప్పందం కుదుర్చుకున్నామని ఎల్ అండ్ టీ తెలిపింది. అనేక ఆర్థిక, నిర్మాణాత్మక, నియంత్రణపరమైన సవాళ్లతో లావాదేవీ పూర్తి చేయడంలో జాప్యం నెలకొందని వెల్లడించింది.ప్రభుత్వానికి సవాల్‌గా మారిన రూ.13,600 కోట్ల రుణ సమీకరణఏప్రిల్‌లో కుదిరిన ఒప్పందంతో జూన్ 30 నాటికి విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని ఆశించినా పూర్తి కాకపోవడంతో ఆ తర్వాత గడువును సెప్టెంబర్ 30కి సవరించింది. తాజాగా డిసెంబర్?కు పొడిగించింది. హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి కావాల్సిన రూ.13,600 కోట్ల రుణ సమీకరణే ప్రభుత్వానికి సవాల్?గా మారింది. ఈ మేరకు రుణాలను తక్కువ వడ్డీకి ఇచ్చే బ్యాంకులను ఎంపిక చేసే బాధ్యతను హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ఎస్బీఐ క్యాప్స్?కు అప్పగించింది.దసరా నాటికి హైదరాబాద్ మెట్రో స్వాధీనం!మరోవైపు విజయదశమి నాటికి మెట్రో మొదటిదశ స్వాధీనం చేసుకునే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. కేంద్రం సూచించినట్లుగా మెట్రో ఈ బాధ్యతను ఎస్బీఐ క్యాప్స్‌కు ఇదివరకే అప్పగించింది. ఈ సంస్థ గుజరాత్ గిఫ్ట్‌సిటీ, ముంబయిలోని బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కానీ బ్యాంకులు చెప్పే వడ్డీ రేటే ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం రూ.13,600 కోట్ల రుణాలపై సరాసరిన ఏడెనిమిది శాతం వరకు వడ్డీ ఉన్నందున అంతకంటే తక్కువకే రుణాలు పొందగలిగినప్పుడు మాత్రమే ప్రభుత్వంపై అదనపు భారం తగ్గుతుంది.ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) వడ్డీ రేటు 4 శాతంలోపే ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ చివరి నిమిషంలో రుణం ఆగిపోయింది. తక్కువ వడ్డీ రేటుకు అప్పులిచ్చే బ్యాంకుల కోసం ఎస్బీఐ క్యాప్స్ ప్రయత్నిస్తోంది. తాజాగా (యూబీఐ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోన్? ఇచ్చేందుకు ముందుకొచ్చినప్పటికీ వడ్డీరేటు ఏడు శాతానికి పైనే చెబుతోంది. రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తోంది. హెచ్ఎండీఏ నుంచి నిధులు సమకూర్చేందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్?ఎఫ్?సీ) లోన్? కోసం కూడా ప్రయత్నాలను కొనసాగిస్తోంది. గతంలో కుదిరిన అగ్రిమెంట్ ప్రకారం రుణాలను విడుదల చేయాలని మెట్రో అధికారులు ఎప్పటికప్పుడు వినతిపత్రాలు రాస్తూనే ఉన్నారు.

ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ ఆపండి.. హైకోర్టుకు విజయారెడ్డి.. విచారణ వాయిదా



ఖైరతాబాద్ :ఖైరతాబాద్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. దివంగత మాజీ మంత్రి పి. జనార్దన్ రెడ్డి కుమార్తె విజయారెడ్డి ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.విజయారెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, 2024 ఎన్నికల్లో దానం నాగేందర్ విజయాన్ని సవాల్ చేస్తూ తమ క్లయింట్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. ఆ ఎన్నికల అఫిడవిట్‌లో దానం నాగేందర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ పాత పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిలిపివేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.వాదనలు విన్న హైకోర్టు, ఈ పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు తాజా నిర్ణయంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రక్రియపై ప్రస్తుతానికి ఉత్కంఠ నెలకొంది.

ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్స్ లాంటివే :



మహబూబ్‌నగర్ : రాష్ట్రంలో రెండు చోట్ల జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు (సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్స్‌గానే భావిస్తున్నామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హైద్రాబాద్, రంగారెడ్డి, పాలమూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం బీఆర్ఎస్ () పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యతగా వ్యవహరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల వారిలో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వెల్లడించారు. పట్టభద్రులు అందరూ తాజాగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. పార్టీ శ్రేణులు గ్రామ, గ్రామానా పట్టభద్రులను కలసి ఓటు నమోదు చేయించాలని కోరారు.43నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుందని వెల్లడించారు. ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న దృష్ట్యా గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయం శిరోధార్యమని అన్నారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రభుత్వానికి చెంప చెల్లుమనిపించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వాటితో పాటు నిర్వహిస్తారా ముందే నిర్వహిస్తారా ఖైరతాబాద్ ఉపఎన్నికపై సస్పెన్స్



ఖైరతాబాద్: ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బై ఎలక్షన్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. 2024 ఏప్రిల్ 23 నుంచే ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు ఇటీవల శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు.6 నెలల్లోగా ఉపఎన్నిక నిర్వహించాలి కానీ శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం అధికారులు తాజాగా లేఖ రాశారు. సాధారణంగా ఎక్కడైనా నియోజకవర్గం ఖాళీ అయితే 6 నెలల్లోగా బై ఎలక్షన్ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఈ నియోజకవర్గ విషయంలో తలెత్తిన పరిణామాలతో ఇది సాంకేతికంగా రెండున్నర సంవత్సరాలుగా ఖాళీగా ఉంది. ఈ పరిస్థితుల్లో వెంటనే ఉప ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది.ఓటర్ల జాబితా నవంబర్ 9న ప్రకటన వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉత్తరాఖండ్, గోవా, మణిపుర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. వాటితో పాటే ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక జరపాలా లేక ముందే నిర్వహించాలా? అనే అంశంపై అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 'సర్' అనంతరం తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల 9న ప్రకటిస్తారు. 'సర్' విచారణ గడువును మరోసారి పొడిగించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఓటర్ల తుది జాబితా ప్రకటించే వరకు ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికకు వెళ్లే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలోనే ఖైరతాబాద్ ఎన్నిక ఎప్పుడు ఉంటుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక నిర్వహించడానికి కారణమిదేఅసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్, ఆ తరువాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినా ఆయనపై చర్యలు తీసుకోకుండా గతంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిటిషన్లను కొట్టివేశారని బీఆర్ఎస్ పేర్కొంది. స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్, స్పీకర్ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. ఎమ్మెల్యేగా అనర్హుడని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించి, ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ అయ్యాయి.హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా కోర్టు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) నిబంధనలను గుర్తు చేస్తూ వ్యాఖ్యలు చేసింది.

భాగ్యనగరానికి మరో బడా కంపెనీ హైదరాబాద్‌కు ఎంట్రీ ఇచ్చిన అమెరికా దిగ్గజ సంస్థ 'డోర్‌డాష్'



హైదరాబాద్ :అమెరికాకు చెందిన ప్రముఖ లోకల్ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన 'డోర్‌డాష్' భారత్‌లో తన మొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ప్రస్తుతానికి ఈ సంస్థ 500 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను మొదలుపెట్టింది. రానున్న రెండేళ్లలో ఈ సంఖ్యను 3 వేలకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో భాగంగా ఈ సంస్థలో కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అండ్ ఇంటిగ్రిటీ(సీఎక్స్ఐ)తో పాటు జనరల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు పని చేస్తాయి. అయితే ఈ సంస్థకు అమెరికాలోని టెంపే, మెక్సికోలోని మెక్సికో సిటీలో స్థాపించిన కేంద్రాల తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సీఎక్స్ఐ సెంటర్ మూడోది కానుండటం విశేషం.40కి పైగా దేశాల్లో కార్యకలాపాలుకస్టమర్లు, వ్యాపారులు, డెలివరీ భాగస్వాములకు మెరుగైన సేవలను అందించడంలో చురుకుగా తోడ్పడుతూ తమ ప్రపంచవ్యాప్త కార్యకలాపాల్లో హైదరాబాద్ కేంద్రం కీలకంగా వ్యవహరించనుందని కంపెనీ ప్రకటించింది. డోర్‌డాష్‌కు ప్రపంచవ్యాప్తంగా 5.6 కోట్లకు పైగా నెలవారీ యాక్టివ్ కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ 40కి పైగా దేశాల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2025లో ఈ కంపెనీ మార్కెట్‌ప్లేస్ గ్రాస్? ఆర్డర్ విలువ 100 బిలియన్ డాలర్లకు పైగా నమోదు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్?బాబు బుధవారం హైటెక్ సిటీలో ఈ కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించారు.10 లక్షల మందికి ఉపాధిఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 2029 నాటికి జీసీసీల ద్వారా 10 లక్షల మంది ఉపాధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సుమారు 500 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయన్నారు. లక్షకు పైగా ప్రత్యక్షంగా, మూడు లక్షలకు పైగా పరోక్ష ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మరో 100 జీసీసీలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జీసీసీల్లో 5 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో జోనల్ ఆఫీసర్ అపర్ణ ఆకస్మిక తనిఖీ



కారేపల్లి, అక్టోబర్ 01 : కారేపల్లిలోని శ్రీ కవిత ఇంజినీరింగ్ కళాశాల భవన్‌లో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి.అపర్ణ గురువా రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడిన ఆమె విద్య బోధన, వసతి, భోజనం, ఆరోగ్యం, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు. అనంతరం ఫూ-1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ పరీక్షలు సక్రమంగా జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్, కిచెన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కల్పించాలని పేర్కొన్నారు.

కేటీఆర్ 8 వేల ఎకరాల కబ్జా ఆరోపణలపై ఎవిడెన్స్ ఏది



కరీంనగర్: ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ 10 సంవత్సరాల్లో చాలాసార్లు కరీంనగర్ జిల్లాకు వచ్చారు. ఎప్పుడొచ్చినా కూడా కరీంనగర్ జిల్లాకు నిధుల వరదను తీసుకొచ్చి ఈ జిల్లాను రాష్ట్రంలోనే గొప్ప జిల్లాగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. కరీంగనర్ జిల్లాకు కేసీఆర్ ఎట్లా నిధులిచ్చారో.. నిన్న రేవంత్ వస్తున్నరు కదా నిధులిస్తడని భావించాం. 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపిస్తే నిన్న వచ్చిన రేవంత్ రెడ్డి ఆరోపణలు, విధ్వంసం, వ్యక్తిగత దూషణలకు పరిమితమైండని మండిపడ్డారు.వ్యక్తిగతంగా ఎందుకు దాడి చేస్తుండని అడిగితే.. ప్రభుత్వంలో ఏం చేయనీకి చేతనైతలేదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు. ప్రజలు 1000 రోజులు పరిపాలనలో తీవ్రంగా నిరసిస్తుంటే.. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలే. లేనిపోని ఆరోపణలు చేయడం, వ్యక్తిగత విమర్శలు చేయడం.. ఇది ఈ ముఖ్యమంత్రికి అలవాటైపోయింది.. మేం కూడా 15-16 సంవత్సరాలుగా నలుగురైదుగురు ముఖ్యమంత్రులను చూసినం. కేటీఆర్ 8 వేల ఎకరాలు కబ్జా చేశారు, సిరిసిల్లకు వస్తూ దానిపై ఎవిడెన్స్ తెస్తానని రేవంత్ రెడ్డి చాలా సార్లు అన్నాడు.. వచ్చేటప్పుడు తెస్తా అన్నఎవిడెన్స్ ఏది అని ప్రశ్నించారు.

'వ్యక్తిగత విమర్శలతో కాలమెల్లపుచ్చుతున్న సీఎం'



కోదాడ, అక్టోబర్ 01 : ఎన్నికలు పూర్తయి దాదాపు మూడేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలలో తామేం చేశామో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభలో కేసీఆర్ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కోదాడలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తారేమోనని అక్కడి ప్రజలు ఎదురు చూశారని, కానీ వారికి నిరాశే ఎదురైందన్నారు. ఇంకెంతకాలం వ్యక్తిగత విమర్శలతో కాలం వెళ్లబుచ్చుతారని, అక్కడి ప్రజలే బహిరంగంగా విమర్శిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సిరిసిల్లలో ముఖ్యమంత్రి ప్రసంగంలో అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన సమాధానాలు కనిపించలేదని బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. చేయబోయే పనులపై స్పష్టమైన రూపకల్పన లేదని, చేసిన పనులను చెప్పుకోవడానికి కూడా ప్రభుత్వం వద్ద చెప్పుకోదగ్గ ఘనతలు లేవన్నారు. కేటీఆర్ డిగిన ప్రశ్నల్లో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా, 'ఫిరంగులు పేలుద్దాం', 'గద్దెలు కూల్చుదాం' వంటి అనాయాదవ్ విమర్శించారు. చేయబోయే పనులపై స్పష్టమైన రూపకల్పన లేదని, చేసిన పనులను చెప్పుకోవడానికి కూడా ప్రభుత్వం వద్ద చెప్పుకోదగ్గ ఘనతలు లేవన్నారు. కేటీఆర్ డిగిన ప్రశ్నల్లో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం ంబద్ధ రాజకీయ విమర్శలకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ ఉద్యమ కారులపై రేవంత్ రెడ్డి ఫిరంగులు ఎక్కుపెట్టిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.ముఖ్యమంత్రి మాట్లాడు తున్న తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని, రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, కేవలం ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేయడం పట్ల ప్రజలు ఏవగించుకుంటున్న తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత కక్షలు, కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి చెప్పి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, హామీల అమలుపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు పరిమితమవుతున్న ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.

జనరల్ న్యూస్

గౌహతి వన్డేలో అదరగొట్టిన రోహిత్



గౌహతి వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో అదరగొడుతున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఏకంగా 405 పరుగులు సాధించి, భారత్ ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.అనంతరం 406 పరుగుల భారీ లక్ష్య ఛేధనతో బరిలోకి దిగిన టీమిండియా సైతం అదే స్థాయిలో ఎదురుదాడి ప్రారంభించింది. భారత ఓపెనర్లు వెస్టిండీస్ బౌలర్లపై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శిస్తూ విరుచుకుపడ్డారు. ఓపెనర్లుగా క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సూపర్ సెంచరీలతో చెలరేగి ఆడటంతో భారత్ పటిష్ట స్థితిలో కొనసాగుతోంది. రోహిత్ శర్మ 73 బంతుల్లో 100 పరుగులు చేయగా.. ప్రస్తుతం శుభమన్ గిల్ 84 బంతుల్లో 143 పరుగులతో నాటౌట్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పుడు భారత్ స్కోర్ 0 వికెట్ల నష్టానికి253గా ఉంది.. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది.ప్రస్తుతం భారత్ విజయ లక్ష్యానికి 152 పరుగుల దూరంలో ఉంది.. అంటే భారత్ 144 బంతుల్లో 152 పరుగులు చేయాల్సి ఉంది. భారత్ బ్యాటర్ దూకుడు ఇలాగే కొనసాగితే విజయం ఈజీగా భారత్‌కు దక్కుతంది.

బంగారం కొనాలనుకునేవారికి అలర్ట్..



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ప్రస్తుతం దిగి వస్తున్నాయి. పెరుగుతున్న ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణ ఆందోళనలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. ఈరోజు సెప్టెంబర్ 16న ఈ రెండు లోహాల ధరలు తగ్గాయి.మంగళవారం వీజశ ఎక్స్ఛేంజ్‌లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. అక్టోబర్ 5, 2026 గడువు తేదీ గల గోల్డ్ ఫ్యూచర్స్, రూ.494 (0.33%) తగ్గి, 10 గ్రాములకు రూ.1,50,736 వద్ద ట్రేడ్ అయ్యాయి. ట్రేడింగ్ సమయంలో, బంగారం కనిష్టంగా రూ.1,50,650 మరియు గరిష్టంగా రూ.1,51,553 ను తాకింది.ఇదిలా ఉండగా, డిసెంబర్ 4, 2026 గడువు తేదీ గల సిల్వర్ ఫ్యూచర్స్, కిలోకు రూ. 2,31,202 వద్ద 0.64% లేదా రూ. 1,488 మేర తగ్గి ట్రేడవుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో స్పష్టమైన అమ్మకాల ఒత్తిడి, సిల్వర్ ఇంట్రాడే శ్రేణి రూ. 2,30,816 , రూ. 2,32,546 మధ్య కొనసాగింది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు:ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది. ఇతర రాష్ట్రాల్లో..

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,310 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,540, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,15,020 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,18,090 వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి విషయానికొస్తే..రూ.2,44,900 వద్ద ట్రేడవుతోంది.

నిన్ను అందరూ ద్వేషిస్తారు.. కొడుకుకు వీరేంద్ర సెహ్వాగ్ షాకింగ్ సలహా



భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ తనదైన దూకుడుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే ఆయన కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా క్రికెట్ ప్రపంచంలో అడుగుపెట్టి తన సత్తా చాటుతున్నాడు. జూనియర్ క్రికెట్ నుంచి అండర్-19 స్థాయికి ఎదిగిన ఆర్యవీర్, తాజాగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ సిరీస్‌లో మొత్తం 109 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా 100కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన తండ్రిని పోలిన దూకుడును ప్రదర్శించాడు.

తొలిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్న తన కుమారుడికి వీరేంద్ర సెహ్వాగ్ ఒక అత్యంత విలువైన సలహా ఇచ్చారట. మైదానంలో ఆడేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, కేవలం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలని సూచించారు. పెద్ద పెద్ద పరుగులు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి, కేవలం తన సహజమైన ఆటను ఆస్వాది ంచాలని చెప్పినట్లు సెహ్వాగ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఒకవేళ నువ్వు కేవలం పరుగుల గురించే ఆలోచిస్తే ఒత్తిడి పెరిగి అనుకున్న విధంగా రాణించలేవని తన కొడుకుతో స్పష్టంగా చెప్పినట్లు ఆయన తెలిపారు. క్రికెటర్లుగా ఎదిగే క్రమంలో క్రీడాకారులు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని సెహ్వాగ్ తన కుమారుడికి నూరిపోశారు. "ప్రజలు నిన్ను ప్రేమిస్తారు, నీపై విమర్శలు గుప్పిస్తారు, చివరికి నిన్ను ద్వేషిస్తారు కూడా. కానీ నువ్వు వాటికి ఎలాంటి స్పందన ఇవ్వాల్సిన అవసరం లేదు" అని సెహ్వాగ్ ఆర్యవీర్‌కు హితవు పలికారు. ఇతరులు నీ గురించి ఏమనుకుంటున్నారనే దానికంటే, నీ ఆటతీరు మెరుగుపరుచుకోవడంపైనే పూర్తి దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చింది వాళ్ళు మాట్లాడనివ్వాలని, నువ్వు మాత్రం నీ ప్రాక్టీస్, ఆటపైనే శ్రద్ధ పెట్టాలని కొడుకును ప్రోత్సహించారుతండ్రి చెప్పిన మాటలను ఆర్యవీర్ సెహ్వాగ్ ఎంతో సీరియస్‌గా తీసుకుని మైదానంలో అద్భుతంగా రాణించాడని వీరేంద్ర సెహ్వాగ్ సంతోషం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆర్యవీర్ జట్టుకు మంచి ఆరంభాలను అందించాడు. హాఫ్ సెంచరీ చేజారినప్పటికీ చివరి మ్యాచ్‌లో 47 పరుగులతో రాణించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తండ్రి ఇచ్చిన మానసిక స్థైర్యం, సలహాలే తన కొడుకును మైదానంలో నిలకడగా ఆడేలా చేస్తున్నాయని సెహ్వాగ్ గర్వంగా తెలిపారు.

20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

గౌహతి వన్డేలో భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం



గౌహతిలోని బర్సపార క్రికెట్ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో భారత జట్టు ఘన విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా, పర్యాటక జట్టుపై అలవోకగా నెగ్గి మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 405 పరుగుల భారీ లక్ష్య ఛేధనతో బరిలోకి దిగిన భారత్ లక్ష్యాన్ని ఈజీగా ఛేధించింది. తొలుత ఓపెనర్లు వచ్చిన శుభమిన్ గిల్ డబుల్ సెంచరీ, రోహిత్ శర్మ అద్భుత సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోశించారు.తొలుత టాస్ గెలిచి భారత్ ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 405 పరుగుల భారీ స్కోర్ చేసింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జాన్ చంప్‌బెల్ 68 బంతుల్లో 101 పరుగులు చేయగా, షాయ్ హోప్ 94 బంతుల్లో 104 పరుగులు, అమీర్ జంగూ 77 బంతుల్లో 114 పరుగులు చేసి భారత్ బౌలర్లపై విరుచుకు పడ్డారు. ఇక మొత్తం 50 ఓవర్లలో వెస్టిండీస్ జట్టు భారత్ ముందు 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.ఇక భారీ లక్ష్య ఛేధనలో బరిలోకి దిగిన భారత్ బ్యాటర్లు సైతం అదే ఊపుతో వెస్టిండీస్ బౌలర్లను ఉతికారేశారు. తొలుత ఓపెనర్లు వచ్చిన శుభమన్ గిల్ డబుల్ సెంచరీ(133 బంతుల్లో 223)తో అదరగొట్టగా.. 75 బంతుల్లో 101 పరుగులు చేసిన భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక తర్వాత వచ్చిన కోహ్లీ 19 బంతుల్లో 29, గౌక్వాడ్ 37 బంతుల్లో 31 పరుగులు చేయడంతో 6 ఓవర్ల 3 బంతులు ఉండగానే భారత్ విజయలక్ష్యాన్ని ఛేధించింది.అయితే ఈ ఇది మొత్తం మూడు వన్డేల సిరీస్ కావడంతో.. తొలి వన్డేలోనూ భారత్ వెస్టిండీస్‌పై విజయం సాధించింది. తాజాగా రెండో వన్డేలోనూ భారత్ ఘన విజయం సాధించడంతో.. మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది.

అక్టోబర్ 1లోపు కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సిలిండర్ల సరఫరా బంద్..!



ఇంట్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్న వారికి బిగ్ అలర్ట్. గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారు ఆధార్ ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు అక్టోబర్ 1 వరకు మాత్రమే గడువు ఉంది. అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్యాస్ సబ్సిడీ కట్ అయ్యే అవకాశముంది. అలాగే గ్యాస్ బుకింగ్‌లో కూడా సమస్యలు ఎదుర్కొనే అవకాశముంది. గ్యాస్ ఈకేవైసీని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉండదని, సిలిండర్ల సరఫరా కూడా ఆగిపోతుందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు క్లారిటీ ఇచ్చాయి.గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందా..?ఈకేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టతిచ్చాయి. పెట్రోలియం మంత్రిత్వశాఖ నుంచి అలాంటి ఆదేశాలు ఏమీ రాలేదని చెబుతున్నాయి. ఆధార్ కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోతుందని అంటున్నాయి. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూ.300 సబ్సిడీ నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నాయి. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం ఈకేవైసీని తీసుకొచ్చింది. ఒకే వ్యక్తి రెండు కనెక్షన్లను ఉపయోగిస్తుండటం, మరణించినవారి పేర్లపై సబ్సిడీని పొందుతుండటం వంటి వాటిని అరికట్టేందుకు ఈ ప్రక్రియను తప్పనిసరి చేసింది. డొమెస్టిక్ వినియోగదారులే కాకుండా సాధారణ నాన్ సబ్సిడీ సిలిండర్లు వాడేవారు కూడా కేవైసీ పూర్తి చేయాలి.ఇక కమర్షియల్ సిలిండర్లు వాడేవారికి ఆధార్ ఈకేవైసీ అవసరం లేదు. అయితే గృహ సిలిండర్ల వినియోగదారులు గ్యాస్ కేవైసీ పూర్తి చేయడానికి గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే ఉండి ఆన్ లైన్ ద్వారా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇండేన్ గ్యాస్ వినియోగదారులు ఇండియన్ ఆయిల్ వన్, హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు హెచ్‌పీ గ్యాస్, భారత్ గ్యాస్ వినియోగదారులు భారత్ గ్యాస్ యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని కేవైసీ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. ఆధార్ ఆర్డీ యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఫేస్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. మొబైల్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ ఇందుకు అవసరం. ఇక ఆఫ్ లైన్ విధానంలో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి మీ ఆధార్ ,గ్యాస్ పాస్ బుక్ అందించి కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఇక గ్యాస్ డెలివరీ చేయడానికి వచ్చే డెలివరీ బాయ్ దగ్గర ఉండే బయోమెట్రిక్ మెషీన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇలా మూడు విధాలుగా ఆధార్ కేవైసీ పూర్తి



మస్త్ చేశావయ్యా..! కేసీఆర్ పాత్రలో జీవించావు..!

నటుడు ప్రియదర్శి మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తాను నటించిన ప్యారడైజ్ సినిమా గురించి అలాగే సినిమాలో ఆయన నటించిన శంకరన్న పాత్ర గురించి హరీష్ రావుతో ముచ్చటించారు ప్రియదర్శి, ఈ సందర్భంగా ప్రియదర్శి ఆయన సినీ ప్రయాణం, భవిష్యత్ ప్రాజెక్టులపై కూడా కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగే పోరాటాలు ఒక జాతి విముక్తికి ఎలా స్ఫూర్తినిస్తాయో.. మనం తెలంగాణ సాధనలో చూశామని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తుచేశారు. ఒక జాతి గుర్తింపు కోసం జరిగిన పోరాటాన్ని ఇటీవల వచ్చిన ప్యారడైజ్ సినిమాలో అద్భుతంగా ఆవిష్కరించారని, ఆ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్రలో ప్రియదర్శి జీవించారని ఆయన కొనియాడారు.కేసీఆర్ హావభావాలు, నడక, మాట తీరును పట్టుకోవడం చాలా కష్టమని.. కానీ, ఆ పాత్రలో ప్రియదర్శి పరకాయ ప్రవేశం చేసి అత్యంత సహజంగా నటించారని ప్రశంసించారు. ఆ పాత్ర ద్వారా ప్రియదర్శి ప్రజలకు చాలా బలంగా కనెక్ట్ అయ్యారని అభినందించారు. ప్యారడైజ్ సినిమా బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ యాసకు, మన పల్లె కథలకు ప్రియదర్శి కేరాఫ్ అడ్రస్‌గా మారారని హరీశ్ రావు అన్నారు. గతంలో వచ్చిన 'మల్లేశం' సినిమా ద్వారా తెలంగాణ చేనేత కార్మికుల కష్టాలను, 'బలగం' సినిమాతో మన పల్లె సంస్కృతిని, కుటుంబ బంధాలను ప్రపంచానికి అద్భుతంగా చాటిచెప్పారని గుర్తుచేశారు.ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చి.. తన స్వయంకృషితో మట్టి కథలను మోసే అద్భుతమైన నటుడిగా ప్రియదర్శి ఎదగడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. తెలంగాణ సినిమా, సంస్కృతిని మరింత ముందుకు తీసుకెళ్లేలా ఆయన భవిష్యత్తులో మరెన్నో గొప్ప ప్రాజెక్టులు చేయాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. మాజీ మంత్రి హరీశ్ రావుకి రు.కేసీఆర్ హావభావాలు, నడక, మాట తీరును పట్టుకోవడం చాలా కష్టమని.. కానీ, ఆ పాత్రలో ప్రియదర్శి పరకాయ ప్రవేశం చేసి అత్యంత సహజంగా నటించారని ప్రశంసించారు. ఆ పాత్ర ద్వారా ప్రియదర్శి ప్రజలకు చాలా బలంగా కనెక్ట్ అయ్యారని అభినందించారు. ప్యారడైజ్ సినిమా బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ యాసకు, మన పల్లె కథలకు ప్రియదర్శి కేరాఫ్ అడ్రస్‌గా మారారని హరీశ్ రావు అన్నారు. గతంలో వచ్చిన 'మల్లేశం' సినిమా ద్వారా తెలంగాణ చేనేత కార్మికుల కష్టాలను, 'బలగం' సినిమాతో మన పల్లె సంస్కృతిని, కుటుంబ బంధాలను ప్రపంచానికి అద్భుతంగా చాటిచెప్పారని గుర్తుచేశారు.ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చి.. తన స్వయంకృషితో మట్టి కథలను మోసే అద్భుతమైన నటుడిగా ప్రియదర్శి ఎదగడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. తెలంగాణ సినిమా, సంస్కృతిని మరింత ముందుకు తీసుకెళ్లేలా ఆయన భవిష్యత్తులో మరెన్నో గొప్ప ప్రాజెక్టులు చేయాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. మాజీ మంత్రి హరీశ్ రావుకి నటుడు ప్రియదర్శి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజల వనటుడు ప్రియదర్శి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం



మేడమ్ ఇది మీరేనా

పై ఫొటోలో ఉన్న దెవరో గుర్తు పట్టారా? ఈమె ఒకప్పుడు టాలీవుడ్ లో ఫేమస్ హీరోయిన్. స్టార్ హీరోలతో కలిసి బ్లాక్ బస్టర్స్ సినిమాల్లో యాక్ట్ చేసింది. ఒక్క తెలుగులోనే కాదు తమిళం, కన్నడ, మలయాళం. .ఇలా దక్షిణాది భాషలన్నింటిలోనూ సినిమాలు చేసిందీ అందాల తార. వందలాది సినిమాల్లో నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ తన అభినయ ప్రతిభకు ప్రతీకగా జాతీయ ఉత్తమ నటి పురస్కారం కూడా అందుకుంది. అలాగే తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే కలైమామణి పురస్కారం కూడా సొంతం చేసుకుంది. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సినిమాలు చేయడం లేదు.వందలాది సినిమాల్లో నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ తన అభినయ ప్రతిభకు ప్రతీకగా జాతీయ ఉత్తమ నటి పురస్కారం కూడా అందుకుంది. అలాగే తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే కలైమామణి పురస్కారం కూడా సొంతం చేసుకుంది. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సినిమాలు చేయడం లేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోన్న ఈ ముద్దుగుమ్మ తాజాగా కొన్ని ఫొటోలను తన ఇన్ స్టా గ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. అందులో చక్కని చీరకట్టుతో తలలో పూలతో ఎంతో సాంప్రదాయంగా కనిపించిందీ ముద్దుగుమ్మ. మొదట ఈమెను చూసి చాలా మంది గుర్తు పట్టలేకపోయారు. మరి మీరు గుర్తు పట్టారా?
సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోన్న ఈ ముద్దుగుమ్మ తాజాగా కొన్ని ఫొటోలను తన ఇన్ స్టా గ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. అందులో చక్కని చీరకట్టుతో తలలో పూలతో ఎంతో సాంప్రదాయంగా కనిపించిందీ ముద్దుగుమ్మ. మొదట ఈమెను చూసి చాలా మంది గుర్తు పట్టలేకపోయారు. మరి మీరు గుర్తు పట్టారా? ఈ అందాల తార మరెవరో కాదు ఒకప్పుడు పలు తెలుగు హిట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించిన మీరా జాస్మిన్. అమ్మాయి బాగుంది, గుడుంబా శంకర్, భద్ర, మహారధి, రారాజు, యమగోల మళ్లీ మొదలైంది, గోరింటాకు, మా ఆయన చంటి పిల్లాడు, బంగారు బాబు, అ ఆ ఇ ఈ, ఆకాశ రామన్న తదితర చిత్రాలు మీరాకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి.ఈ అందాల తార మరెవరో కాదు ఒకప్పుడు పలు తెలుగు హిట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించిన మీరా జాస్మిన్. అమ్మాయి బాగుంది, గుడుంబా శంకర్, భద్ర, మహారధి, రారాజు, యమగోల మళ్లీ మొదలైంది, గోరింటాకు, మా ఆయన చంటి పిల్లాడు, బంగారు బాబు, అ ఆ ఇ ఈ, ఆకాశ రామన్న తదితర చిత్రాలు మీరాకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి.కాగా హీరోయిన్ గా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే అనిల్ జాన్ టైటస్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది మీరా జాస్మిన్. 2014 లో వీరి వివాహం జరిగింది. పెళ్లి తర్వాత చాలా రోజుల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈ అందాల తార ఇటీవలే సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేసింది.
కాగా హీరోయిన్ గా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే అనిల్ జాన్ టైటస్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది మీరా జాస్మిన్.

అన్నా ఇది నువ్వేనా! హీరో రామ్‌తో ఉన్న ఈ జబర్దస్త్ స్టార్ కమెడియన్‌ను గుర్తు పట్టారా?



పై ఫొటోలో హీరో రామ్ తో ఉన్న యువకుడిని గుర్తు పట్టారా? ఇతను ఇప్పుడు టాలీవుడ్ లో ఫేమస్ కమెడియన్. 1997లోనే సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాడు. చాలా సినిమాల్లో నటించాడు. ఎన్టీఆర్, అల్లు అర్జున్, రవితేజ తదితర స్టార్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. అప్పట్లో ఒత్తైన జుట్టు.. మంచి హెయిర్ స్టైల్‌తో ఉన్న ఇతను హీరో అవుదామనే ఇండస్ట్రీలోకి వచ్చాడు. కానీ సినిమాల్లో ఎక్కువగా సైడ్ క్యారెక్టర్ రోల్స్ వచ్చాయి. దీంతో పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయాడు. అయితేనేం తనకొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని పాత్రలు చేస్తూ పోయాడు. ఎప్పుడైతే జబర్దస్త్ లోకి అడుగు పెట్టాడో ఈ నటుడి జీవితమే మారిపోయింది. ఎన్నో ఏళ్లుగా నటించినా రానీ గుర్తింపు ఒక్క జబర్దస్త్ కామెడీ షోతో సొంతం చేసుకున్నాడు. ఈ కామెడీ షోలో తన డైన యాక్టింగ్, గెటప్పులతో ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్విస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా దర్శక కేంద్రుడు రాఘవేంద్ర రావు ను అనుకరిస్తూ బాగా హైలెట్ అయ్యాడీ కమెడియన్. ఒక షోలో రాఘవేంద్ర రావు గెటప్పులో ఇతనిని చూసి స్వయంగా మెగాస్టార్ చిరంజీవి ఆశ్చర్యపోయారు. ఇప్పుడు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా ఉంటున్న ఈ కమెడియన్ మరెవరో కాదు జబర్దస్త్ ఫేమ్ గడ్డం నవీన్.కాగా జబర్దస్త్ లోకి రాక ముందు పలు సినిమాల్లో నటించారు నవీన్. రామసక్కనోడు, ఆది, ఇష్టం, 16 టీన్స్, ఇడియట్, నాగ, బ్యాడ్ బాయ్స్ తదితర హిట్ సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో తళుక్కుమన్నారు. ఎక్కువగా విలన్ గ్యాంగ్స్ లోనే కనిపించిన ఆయన అదిరే అభి, చలాకీ చంటి సహాయంతో జబర్దస్త్ లోకి అడుగు పెట్టాడు. ముఖ్యంగా అదిరే అభి టీమ్ లో అభి, రాముతో కలిసి నవీన్ చేసిన స్కిట్స్ ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించాయి. ఇక పై ఫొటో విషయానికి వస్తే.. హీరో రామ్ పోతినేని నటించి మొదటి సినిమా దేవదాసు టైమ్ లో తీసుకున్నదని తెలుస్తోంది.

థియేటర్లలో సినిమాల పండుగ.. ఒక్కరోజే 10 చిత్రాలు రిలీజ్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఈ వారం వినోదాల విందు నెలకొనబోతోంది. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా వరుస సెలవులు రావడం, వీకెండ్ కలసిరావడంతో బాక్సాఫీస్ వద్ద పెద్ద ఎత్తున సినిమాలు పోటీకి దిగుతున్నాయి. ఏకంగా ఒకే రోజు దాదాపు 10 సినిమాలు థియేటర్లలోకి రానుండటంతో సినీ ప్రియులకు పండుగ వాతావరణం నెలకొంది. చిన్న సినిమాలు, డబ్బింగ్ చిత్రాలు, భారీ కాన్వెస్ట్ సినిమాలు ఇలా రకరకాల జోనర్లలో ప్రేక్షకులు అలరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ వారం విడుదలవుతున్న చిత్రాల్లో ప్రధానంగా ఆకట్టుకుంటున్నది 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. మలయాళ వర్సటైల్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ హీరోగా శశాంక్ యేలేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫాంటసీ కామెడీ డ్రామాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఆర్కా మీడియా, ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.మరో క్రేజీ ప్రాజెక్ట్ 'సిగ్మా'. సందీప్ కిషన్ కథానాయకుడిగా, ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటించిన ఈ హీస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మనవడు, నటుడు విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకత్వం వహించడం విశేషం. వీటితో పాటు నివిన్ పౌలీ, సూరి కాంబినేషన్‌లో రామ్ దర్శకత్వం వహించిన తమిళ సైకలాజికల్ థ్రిల్లర్ 'సంచారి' కూడా తెలుగులో అలరించేందుకు సిద్ధమైంది. బాలీవుడ్



'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' సినిమాలో నటించిన ఈ పాప ఎవరో తెలుసా?

మలయాళం నటుడు ఫహద్ ఫాజిల్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా డోంట్ ట్రబుల్ ది ట్రబుల్. ఆర్కా మీడియా వర్క్స్, షోవింగ్ బిజినెస్ బ్యానర్స్ పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ ఎస్ కార్తికేయ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. అలాగే దర్శక ధీరుడు రాజమౌళి ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తుండడంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయిఅడ్వెంచర్ ఫాంటసీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాకు శశాంక్ యేలేటి దర్శకత్వం వహించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ శుక్రవారం (అక్టోబర్ 02)న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో సారా పాలేకర్ అనే చైల్డ్ ఆర్టిస్ట్ ఓ కీలక పాత్ర చేసిందిఅడ్వెంచర్ ఫాంటసీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాకు శశాంక్ యేలేటి దర్శకత్వం వహించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ శుక్రవారం (అక్టోబర్ 02)న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో సారా పాలేకర్ అనే చైల్డ్ ఆర్టిస్ట్ ఓ కీలక పాత్ర చేసింది.ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన గ్లింప్స్, ట్రైలర్ కంటెంట్ లో ఫహద్ ఫాజిల్ తో పాటు ఈ పాపనే ఎక్కువగా కనిపించింది. ఈ మూవీ మొత్తం దాదాపు వీరిద్దరి చుట్టూనే తిరుగుతుందని తెలుస్తోంది. ఇక మంగళవారం (సెప్టెంబర్ 29) జరిగిన ఈ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లోనూ సారా నే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది.ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన గ్లింప్స్, ట్రైలర్ కంటెంట్ లో ఫహద్ ఫాజిల్ తో పాటు ఈ పాపనే ఎక్కువగా కనిపించింది. ఈ మూవీ మొత్తం దాదాపు వీరిద్దరి చుట్టూనే తిరుగుతుందని తెలుస్తోంది. ఇక మంగళవారం (సెప్టెంబర్ 29) జరిగిన ఈ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లోనూ సారా నే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ప్రస్తుతం ఈ చైల్డ్ ఆర్టిస్ట్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. నెటిజన్లు కూడా ఈ చిన్నారి ఎవరో, తన బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసుకునేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ క్యూటీ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.ప్రస్తుతం ఈ చైల్డ్ ఆర్టిస్ట్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. నెటిజన్లు కూడా ఈ చిన్నారి ఎవరో, తన బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసుకునేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ క్యూటీ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2017లో పుట్టిన సారా పాలేకర్.. నాలుగేళ్లకే అంటే 2021లో నటించడం మొదలుపెట్టింది. మరాఠీలో కొన్ని సీరియల్స్, టీవీ షోల్లో చేసింది సారా. అలాగే కొన్ని ఆల్బమ్ సాంగ్స్ కూడా చేసింది. ఇక ప్రస్తుతం సినిమాల్లో బాలనటిగా రాణిస్తోంది సారా. గతంలో విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలోనూ సారా పాలేకర్ వెంకీ కూతురిగా నటించింది.2017లో పుట్టిన సారా పాలేకర్.. నాలుగేళ్లకే అంటే 2021లో నటించడం మొదలుపెట్టింది. మరాఠీలో కొన్ని సీరియల్స్, టీవీ షోల్లో చేసింది సారా. అలాగే కొన్ని ఆల్బమ్ సాంగ్స్ కూడా చేసింది. ఇక ప్రస్తుతం సినిమాల్లో బాలనటిగా రాణిస్తోంది సారా. గతంలో విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలోనూ సారా పాలేకర్ వెంకీ కూతురిగా నటించింది. ఇప్పుడు మళ్లీ డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.